కాంగ్రెస్ పార్టీ గెలుపు కోసం కృషి చేద్దాం



ప్రచారంలో భాగంగా కరపత్రాలను పంపిణీ చేస్తున్న నర్సింహారెడ్డి

బోడుప్పల్: కార్యకర్తలు, నాయకులు ఐక్యంగా కాంగ్రెస్ పార్టీ గెలుపు కోసం కృషి చేద్దామని బోడుప్పల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పోగుల నర్సింహారెడ్డి అన్నారు. 4వ డివిజన్ పరిధిలో నిర్వహించిన గడప గడప కార్యక్రమంలో పాల్గొని ఆయన ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ప్రచారంలో ప్రజల నుంచి మంచి స్పందన లభిస్తోందన్నారు. కాంగ్రెస్ ఆరు గ్యారంటీలను ప్రజల్లో తీసుకెళ్తున్నట్లు వెల్లడించారు. మేడ్చల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి తోటకూర వజ్రేష్‌యాదవ్‌ను భారీ మెజార్టీతో గెలిపిద్దామని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో మేడ్చల్ నియోజకవర్గ బీ బ్లాక్ ప్రధాన కార్యదర్శి కొత్త కిశోర్ గౌడ్, కార్పొరేటర్ బొమ్మక్ కళ్యాణ్‌కుమార్, మాజీ వార్డు సభ్యులు బొమ్మక్ రమేష్ తదితరులు పాల్గొన్నారు.

తెలంగాణ జన సమితి మద్దతు సంతోషకరం



మైనంపల్లి హన్మంతరావుతో టీజేఎస్ నాయకుడు ప్రవీణ్ తదితరులు

మల్కాజిగిరి: రాబోయే ఎన్నికల్లో బీఆర్ఎస్‌ను ఓడిద్దామని మల్కాజిగిరి ఎమ్మెల్యే, కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి మైనంపల్లి హన్మంతరావు అన్నారు. తెలంగాణ జన సమితి మల్కాజిగిరి కో ఆర్డినేటర్ ప్రవీణ్‌కుమార్‌తో కలిసి చర్చించారు. ఈ సందర్భంగా మైనంపల్లి మాట్లాడుతూ బీఆర్ఎస్‌ను ఓడించడానికి కాంగ్రెస్ పార్టీ ప్రొఫెసర్ కోదండరాం మద్దతు తీసుకోవడం చాలా సంతోషకరమన్నారు. వారి సూచనలు పాటిస్తూ మల్కాజిగిరిలో ఓటర్లను అభ్యర్థిస్తామన్నారు. ప్రవీణ్ మాట్లాడుతూ పార్టీ ఆదేశాల మేరకు కాంగ్రెస్ పార్టీకి మద్దతుగా ప్రచారం నిర్వహిస్తామన్నారు. కార్యక్రమంలో జీఎన్వీ సతీష్‌కుమార్, వెంకటేష్ యాదవ్, పిట్టల శ్రీనివాస్, లక్ష్మినారాయణ, శారద తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ పార్టీకి పుప్పాల వెంకటేష్ రాజీనామా



ఉప్పల్: కాంగ్రెస్ సీనియర్ నాయకుడు పుప్పాల వెంకటేష్ ఆ పార్టీకి గుడ్ బై చెప్పారు. 25 సంవత్సరాలుగా క్రియాశీలక సభ్యుడిగా, ఎన్ఎస్‌యూఐ వైస్ ప్రెసిడెంట్‌గా పలు కీలక పదవులను చేపట్టారు. ప్రస్తుతం మల్కాజిగిరి టీపీసీసీ- ఓబీసీ ఉప్పల్ నియోజకవర్గ చైర్మన్‌గా కొనసాగుతున్నారు. తన రాజీనామా పత్రాన్ని అధిష్టానానికి పంపినట్లు ఆయన ప్రకటించారు. త్వరలో తన కార్యాచరణ ప్రకటిస్తానని తెలిపారు.

అతిథి అధ్యాపక పోస్టుకు దరఖాస్తుల ఆహ్వానం

అల్వాల్: మల్కాజిగిరి ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో తెలుగు(1), అతిథి అధ్యాపక పోస్టును భర్తీ చేసేందుకు అర్హులైన అభ్యర్థుల నుంచి దరఖాస్తులను ఆహ్వానిస్తున్నామని కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ ఎం.శైలజ తెలిపారు. తెలుగులో పీజీలో ఎస్సీ/ఎస్టీలకు 50 శాతం మార్కులు, ఇతరులకు 55 శాతంపైగా మార్కులు కలిగి ఉండాలని తెలిపారు. పీహెచ్‌డీ, నెట్, సెట్ అనుభవం కలిగిన అభ్యర్థులకు ప్రాధాన్యం ఇస్తారు. అర్హులైన ఆసక్తిగల అభ్యర్థులు ఈ నెల 8వ తేదీ సాయంత్ర 5 గంటలలోపు కళాశాలలోని కార్యాలయంలో తమ దరఖాస్తులను అందజేయాలని కోరారు. ఇతర వివరాలకు కళాశాల అకాడమిక్ కో ఆర్డినేటర్ డాక్టర్ వీ.శ్రీనివాసులు ఫోన్: 94416 49903.

ఉప్పల్‌లో కాంగ్రెస్ జెండా ఎగరేస్తాం

కాంగ్రెస్ ఉప్పల్ అభ్యర్థి మందముల పరమేశ్వర్ రెడ్డి



పెద్దఎత్తున కాంగ్రెస్ పార్టీలో చేరుతున్న యువకులు

ఉప్పల్: కాంగ్రెస్ ఆరు గ్యారంటీ పథకాలకు ప్రజల నుంచి భారీ స్పందన లభిస్తోందని కాంగ్రెస్ ఉప్పల్ అభ్యర్థి మందముల పరమేశ్వర్ రెడ్డి అన్నారు. ఉప్పల్ డివిజన్ వెంకటేశ్వర కాలనీ, ఆనంద్ నగర్ కాలనీలో కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలతో కలిసి విస్తృతంగా ఆయన ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఎక్కడికి వెళ్లినా కాంగ్రెస్ ఆరు గ్యారంటీలకు ప్రజల నుంచి మంచి ఆదరణ లభిస్తోందని అన్నారు. ఈ ఎన్నికల్లో ఉప్పల్‌లో కాంగ్రెస్ జెండా ఎగరేస్తామని తెలిపారు.

చిలుకానగర్ డివిజన్‌లో భారీ చేరికలు

చిలుకానగర్ డివిజన్‌లో పెద్దఎత్తున బీజేపీ నాయకులు కాంగ్రెస్‌లో చేరారు. వారికి పరమేశ్వర్‌రెడ్డి కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. రాష్ట్రంలో రాబోయేది కాంగ్రెస్ సర్కారేనని, ఉప్పల్‌లో పరమేశ్వర్‌రెడ్డి తప్పకుండా గెలుస్తారని పలువురు అన్నారు. కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ నాయకులు బొరంపేట కృష్ణ, ఈగ అంజయ్య, బాకారం లక్ష్మణ్, తుమ్మల దేవిరెడ్డి, బుసం రఘునాథరెడ్డి, సల్ల ప్రభాకర్‌రెడ్డి, గొరిగే మహేష్, మహంకాళి రాజు, వర్కాల మదన్‌గౌడ్, గండు భాస్కర్‌రెడ్డి, వెంకటేష్, ఖాజా మౌలానా, గజ్జల వెంకట్‌రెడ్డి, జాల వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

సంక్షేమం కాంగ్రెస్‌తోనే సాధ్యం

రామంతాపూర్: డివిజన్ పరిధిలోని వివిధ బస్తీలు, కాలనీల్లో సోమవారం కాంగ్రెస్ కార్పొరేటర్ మందముల పరమేశ్వర్‌రెడ్డి విస్తృతంగా పర్యటించి కాంగ్రెస్‌కే ఓటు వేసి గెలిపించాల్సిందిగా ప్రజలను కోరారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ప్రకటించిన ఆరు గ్యారంటీ సంక్షేమ పథకాలు పట్ల ప్రజల నుంచి అనూహ్య స్పందన లభిస్తోందన్నారు. సంక్షేమం, సుస్థిర, సుపరిపాలన కేవలం కాంగ్రెస్ పార్టీ మాత్రమే అందిస్తుందని అన్నారు. కార్యక్రమంలో పలువురు కాంగ్రెస్ నేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు.



రామంతాపూర్‌లో కార్పొరేటర్ రజితా పరమేశ్వర్‌రెడ్డి తదితరులు



ఇంటింటికీ ప్రచారం నిర్వహిస్తున్న కార్పొరేటర్ రజితారెడ్డి

ప్రభుత్వ వ్యతిరేకతే గెలిపిస్తుంది



విస్టా హోమ్స్ ఓనర్స్ అసోసియేషన్ ప్రతినిధులతో పరమేశ్వర్‌రెడ్డి

కుషాయిగూడ: ప్రభుత్వంపై ప్రజల్లో వ్యక్తమవుతున్న వ్యతిరేకతే తనను గెలిపిస్తుందని ఉప్పల్ కాంగ్రెస్ అభ్యర్థి మందుముల పరమేశ్వర్‌రెడ్డి ధీమా వ్యక్తం చేశారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా సోమవారం ఆయన ఏఎస్‌రావునగర్, చర్లపల్లి డివిజన్‌లలో పర్యటించారు. కాలనీ సంక్షేమ సంఘాల ప్రతినిధులు, కుల సంఘాల ప్రతినిధులతో సమావేశమయ్యారు. కాంగ్రెస్ పార్టీ ఆరు గ్యారంటీలను వివరిస్తూ చెయ్యి గుర్తుకు ఓటు వేసి తనను గెలిపించాలని కోరుతూ ప్రచారం సాగించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికల సమయంలో బీఆర్ఎస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేయడంలో పూర్తిగా విఫలమైందన్నారు. మరోమారు ప్రజలను మోసం చేయాలని చేస్తున్న కుట్రను ప్రజలు గమనిస్తున్నారన్నారు. జరగబోయే ఎన్నికల్లో ఓటుతోనే బీఆర్ఎస్‌కు తగిన గుణపాఠం చెబుతారన్నారు.

కాంగ్రెస్‌తోనే ఉప్పల్ అభివృద్ధి సాధ్యం

మల్లాపూర్: కాంగ్రెస్ పార్టీ గెలిస్తే ఉప్పల్ నియోజవకవర్గం అభివృద్ధిలో ముందుకు సాగుతుందని కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి మందముల పరమేశ్వర్ రెడ్డి అన్నారు. సోమవారం మల్లాపూర్ డివిజన్‌కు చెందిన పలువురు యువత పెద్ద సంఖ్యలో పరమేశ్వర్‌రెడ్డి సమక్షంలో పార్టీలో చేరారు. వారికి కాంగ్రెస్ కండువాలు కప్పి ఆహ్వానించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. కాంగ్రెస్ హయాంలో జరిగిన అభివృద్ధే ప్రస్తుతం కనిపిస్తోందన్నారు. బీఆర్ఎస్, బీజేపీ దొంగ డ్రామాలు ఆడుతున్నాయని తెలిపారు. కార్యక్రమంలో నెమలి అనిల్‌కుమార్, బెల్లం శ్రీనువాస్ తదితరులు పాల్గొన్నారు. నాచారం ఎర్రకుంట కాలనీలో ఇంటింటి ప్రచారం చేశారు. బందారం శ్రీకాంత్‌గౌడ్, కృష్ణారెడ్డి, ప్రకాష్‌రెడ్డి, రాంరెడ్డి, రమేష్‌గౌడ్, మోహన్, ప్రదీప్ తదితరులు పాల్గొన్నారు.



జాతీయస్థాయి కరాటేలో విద్యార్థుల ప్రతిభ



సుమన్ చేతులమీదుగా పథకాలు అందుకున్న విద్యార్థులు

కుషాయిగూడ: ఖమ్మంలో జరిగిన జాతీయస్థాయి కరాటే పోటీల్లో కుషాయిగూడ, చర్లపల్లికి చెందిన విద్యార్థులు ప్రతిభ కనబరిచారు. శ్రీశాంత్‌గౌడ్, కుషాల్, సర్వేశ్వర్, సాయిప్రతీక్‌శర్మ బంగారు పథకాలు సాధించగా నిహాల్ వెండి పథకాన్ని అందుకున్నట్లు కరాటే మాస్టర్ బుడిగె రవి కుమార్‌గౌడ్ తెలిపారు. ఈ సందర్భంగా నిర్వాహకులు ప్రముఖ సినీ హీరో సుమన్ చేతులమీదుగా విద్యార్థులు పథకాలు అందుకున్నారు.

గంగపుత్ర సంఘం నూతన కమిటీ ఎన్నిక

బోడుప్పల్: బోడుప్పల్ గంగపుత్ర సంఘం నూతన కమిటీని సోమవారం ఎన్నుకున్నారు. అధ్యక్షులుగా కూర బాలరాజు, ప్రధాన కార్యదర్శిగా బంగారి కుమార స్వామి, కోశాధికారిగా నాగుల లింగ మూర్తి, ఉపాధ్యక్షులుగా కుదిరిపాక జగన్నాథం, నర్ర ప్రభాకర్, పూస అశోక్, గోకుల సత్యనారాయణ, ఉప కోశాధికారిగా మంగిడిపల్లి అశోక్, పబ్లిసిటీ కార్యదర్శిగా నన్నుట రాజేశ్వర్, సంయుక్త కార్యదర్శులుగా రాచమల్ల నాగరాజు, తుంగ తుర్తి సూరయ్య, పంబరీ భిక్షపతి, గడప సత్యనారాయణ, పూస యాదగిరి, కార్యనిర్వహణ కార్యదర్శులుగా నర్మల మనోహర్, దిటి అనిల్, రాసకట్ల రాజేందర్, నీలి దేవరాజ్, పూస బాలకిషన్, సలహాదారులుగా పాక మధుసూదన్, పాక మల్లేశ్వర్‌రావు, పాక శ్రీనివాస్, పూస యాదగిరి, దీటి రాజారాం, ఎగ్జిక్యూటివ్ సభ్యులుగా పూస భీంరాజ్, గడప నర్సింగ్‌రావు, కాముని శివకుమార్, పెంపటి నాగరాజు ఎన్నికయ్యారు.

కరాటేలో సత్తా చాటిన విద్యార్థులు



ఛాంపియన్‌షిప్ కప్‌తో విద్యార్థులు

బోడుప్పల్: మెదక్ జిల్లా బహుదూర్‌పల్లిలో జరిగిన ఓపెన్ కరాటే ఛాంపియన్‌షిప్-2023 పోటీల్లో సన్ ఫైటర్స్ కుంగ్‌ఫూ ఇంటర్నేషనల్ విద్యార్థులు సత్తా చాటారు. బోడుప్పల్ సోమవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో సన్ ఫైటర్స్ కుంగ్‌ఫూ వ్యవస్థాపకులు, మాస్టర్ నంద ప్రసాద్ మాట్లాడుతూ చాంద్‌బాషా, సాత్విక్ గోల్డ్ మెడల్స్, నవనీత్, నవీన్, కీర్తన్ సిల్వర్ మెడల్స్ సాధించినట్లు వెల్లడించారు. రిత్విక్ సాయి, సందీప్ బ్రాడ్ మెడల్స్‌తోపాటు ఓవరల్ చాంపియన్‌షిప్‌ను సాధించినట్లు వెల్లడించారు. రానున్న పోటీల్లో మరిన్ని మెడల్స్ సాధించేందుకు శిక్షణ ఇస్తున్నట్లు వెల్లడించారు.

దివాలీపై అనురాగ్ విద్యార్థులకు అవగాహన



కార్యక్రమాన్ని ప్రారంభిస్తూ..

కాప్రా: ఎల్లారెడ్డిగూడలోని అనురాగ్ ప్రత్యేక అవసరాలు గల పిల్లలకు సోమవారం అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేశారు. దివాలీ సందర్భంగా వారు తయారు చేసిన దియాలు, క్యాండిల్స్, పోస్టర్స్, పేపర్ బ్యాగ్స్ గురించి వివరించారు. అనురాగ్ స్కూల్, సుచిత్ర అకాడమీ స్కూల్ సంయుక్తంగా నిర్వహించిన కార్యక్రమంలో అనురాగ్ స్కూల్ డైరెక్టర్ డాక్టర్ రామ్, సుచిత్ర అకాడమి స్కూల్ ప్రిన్సిపల్ దీపా కపూర్‌తో పాటు సిబ్బంది, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

వేర్వేరు ఘటనలో గంజాయి పట్టివేత

ఉప్పల్: ఉప్పల్ ఎక్సైజ్ పోలీసులు పలుచోట్ల గంజాయిని స్వాధీనం చేసుకుని నిందితులను రిమాండ్‌కు తరలించారు. ఈ ఘటన ఉప్పల్ ఎక్సైజ్ పోలీస్‌స్టేషన్ పరిధిలో సోమవారం చోటు చేసుకుంది. ఎక్సైజ్ పోలీసులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. ఉప్పల్ రాజీవ్ గాంధీ క్రికెట్ స్టేడియం వద్ద గుర్తు తెలియని వ్యక్తులు గంజాయి పడేసి వెళ్లిపోయినట్లు సమాచారం అందుకున్న పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని పరిశీలించగా ఐదు కిలోల ఆరు డ్రై గంజాయి ప్యాకెట్లు లభించాయి. వాటిని స్వాధీనం చేసుకుని సీజ్ చేశారు. మరో ఘటనలో హబ్సిగూడ ఎక్స్ రోడ్డు నుంచి ద్విచక్ర వాహనంపై నాచారం వెళ్తున్న ఇద్దరు వ్యక్తుల వద్ద దాదాపు ఆరు కిలోల గంజాయి ప్యాకెట్లు లభించాయి. వీటితో పాటు హష్ ఆయిల్‌ను కూడా పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. వీరు ఈస్ట్ గోదావరి ప్రాంతానికి చెందిన బూర్తి సురేష్(30), అదే ప్రాంతం పారుపాక ఎస్సీపేటకు చెందిన సారిక వర ప్రసాద్(33)లుగా గుర్తించారు. వీరు నర్సీపట్నం నుంచి కొనుగోలు చేసి నగరంలో అవసరమైన వారికి విక్రయిస్తుంటారు. ఆరు కిలోల గంజాయి, హష్ ఆయిల్, ద్విచక్ర వాహనం స్వాధీనం చేసుకుని రిమాండ్‌కు తరలించినట్లు పోలీసులు తెలిపారు.



ఆస్పత్రి వద్ద అన్నదానం



మల్కాజిగిరి: మధుమోహన్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో మల్కాజిగిరిలోని జిల్లా కేంద్ర ఆస్పత్రిలో సోమవారం రోగులు, వారి బంధువులకు అన్నదానం నిర్వహించారు. నిర్వాహకుడు మధుమోహన్ ముదిరాజ్ మాట్లాడుతూ ఆస్పత్రి అధికారుల సహకారంతో ప్రతి సోమవారం అన్నదానం నిర్వహిస్తున్నట్లు చెప్పారు.

రైల్వే ట్రాక్ వద్ద వ్యక్తి మృతి

అల్వాల్: బొల్లారం రైల్వే ట్రాక్‌పై వ్యక్తి మృతి చెందిన ఘటన చోటు చేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం బటన్‌గూడలో నివసించే అశోక్(36) డ్రైవర్. ఆదివారం ఇంట్లో మద్యం సేవించాడు. అనంతరం భార్యతో మాట్లాడి స్నేహితుల వద్దకు వెళ్తున్నానని చెప్పి ఇంట్లో నుంచి బయటకు వెళ్లాడు. సోమవారం బొల్లారంలోని రైల్వే ట్రాక్ సమీపంలో మృతి చెంది ఉన్నట్లు గుర్తించారు.

ఉప్పల్ నియోజకవర్గాన్ని ఎంతో అభివృద్ధి చేశా..

ఉప్పల్ ఎమ్మెల్యే బేతి సుభాష్‌రెడ్డి



చిలుకానగర్ డివిజన్ నుంచి బీఆర్ఎస్‌లో చేరుతున్న యూత్ కాంగ్రెస్ నేతలు



హబ్సిగూడలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే బేతి సుభాష్‌రెడ్డి, చిత్రంలో బండారి లక్ష్మారెడ్డి తదితరులు

హబ్సిగూడ: అధికారికంగా సీఎం కేసీఆర్ నిర్ణయించిన బీఆర్ఎస్ అభ్యర్థి బండారి లక్ష్మారెడ్డిని భారీ మెజార్టీతో గెలిపిద్దామని ఉప్పల్ ఎమ్మెల్యే బేతి సుభాష్‌రెడ్డి అన్నారు. సోమవారం హబ్సిగూడలోని ఆయన నివాసంలో ఉప్పల్ బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి బండారి లక్ష్మారెడ్డి, పార్టీ ఎన్నికల ఇన్‌చార్జి రావుల శ్రీధర్‌రెడ్డితో కలిసి విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. తాను ఎమ్మెల్యేగా ఉన్న కాలంలో ఉప్పల్ నియోజకవర్గంలో ఎన్నో అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు చేశానని, ఉప్పల్ నియోజకవర్గాన్ని మరింత అభివృద్ధి చేయాలన్నారు. అధిష్టానం నిర్ణయం మేరకు బండారి లక్ష్మారెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించుకునేందుకు కృషి చేస్తానన్నారు. రాష్ట్ర నాయకులు రాగిడి లక్ష్మారెడ్డి, కార్పొరేటర్లు స్వర్ణరాజ్, బొంతు శ్రీదేవి, ప్రభుదాస్, పన్నాల దేవేందర్‌రెడ్డి, మాజీ కార్పొరేటర్లు కొత్త రామారావు, పావనీమణిపాల్‌రెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, బేతి స్వప్నరెడ్డి, బీఆర్ఎస్ డివిజన్ అధ్యక్షులు, నాయకులు బద్దం భాస్కర్‌రెడ్డి, రఘుపతిరెడ్డి, రవీందర్‌రెడ్డి, కార్యకర్తలు పాల్గొన్నారు.

బీఆర్ఎస్‌లో యూత్ కాంగ్రెస్ నేతల చేరిక

ఉప్పల్: చిలుకానగర్ డివిజన్‌కు చెందిన పలువురు యూత్ కాంగ్రెస్ నేతలు, భానుగౌడ్‌తో పాటు అనేక మంది బన్నాల ప్రవీణ్ ముదిరాజ్ ఆధ్వర్యంలో బీఆర్ఎస్‌లో చేరారు. రాష్ట్ర నాయకులు రాగిడి లక్ష్మారెడ్డి, బన్నాల ప్రవీణ్, పల్లె నర్సింగ్‌రావు తదితరులు పాల్గొన్నారు.

- ఉప్పల్ డివిజన్ సాయిబాబా కాలనీ, విజయపురి కాలనీల నుంచి నూర్, బాషా, దూదేకుల, ముస్లిం మైనార్టీ వెల్ఫేర్ అసోసియేషన్ సంఘం ఆధ్వర్యంలో వీరంతా బండారి లక్ష్మారెడ్డికి మద్దతు ప్రకటించారు.
- **కుషాయిగూడ:** చర్లపల్లి డివిజన్ మారుతీ ఎన్‌క్లేవ్ అసోసియేషన్ నూతన కార్యవర్గం ప్రమాణస్వీకారంలో ఉప్పల్ బీఆర్ఎస్ అభ్యర్థి బండారి లక్ష్మారెడ్డి పాల్గొని మాట్లాడారు. ఒక్కసారి ఎమ్మెల్యేగా అవకాశమివ్వండి అని కోరారు.
- **మల్లాపూర్:** మల్లాపూర్ జనప్రియ టౌన్‌షిప్ వాసులు బండారి లక్ష్మారెడ్డికి సంపూర్ణ మద్దతు ప్రకటించారు. మల్లాపూర్ కార్పొరేటర్ పన్నాల దేవేందర్‌రెడ్డి, నెమలి రవికుమార్, కటార్ల భాస్కర్, తదితరులు పాల్గొన్నారు. నాచారం డివిజన్‌కు చెందిన 500 మంది కాంగ్రెస్ పార్టీకి చెందిన మైనార్టీలు పార్టీలో చేరారు.
- **కాప్రా:** ఏఎస్‌రావునగర్‌లో ఏర్పాటు చేసిన ఆర్యవైశ్య సంఘం జిల్లా ఆత్మీయ సమావేశంలో బండారి లక్ష్మారెడ్డి పాల్గొన్నారు. తెలంగాణ మరింత అభివృద్ధి చెందాలంటే కేసీఆర్‌ను హ్యాట్రిక్ సీఎం చేయాలన్నారు.

మల్కాజిగిరిలో మర్రి గెలుపు ఖాయం

అల్వాల్/గౌతంనగర్: మల్కాజిగిరి బీఆర్ఎస్ అభ్యర్థి మర్రి రాజశేఖర్‌రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని అల్వాల్ డివిజన్ కార్పొరేటర్ చింతల శాంతి శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా సోమవారం అల్వాల్ డివిజన్ పరిధిలోని హరిజనబస్తీ, మాలబస్తీ, చాకలిబస్తీ తదితర ప్రాంతాల్లో కార్పొరేటర్ ఇంటింటికీ తిరుగుతూ ప్రచారం నిర్వహించారు. కారు గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని కోరారు. నాయకులు శ్రీనివాస్‌రెడ్డి, వీరమణి, హరి, రాజు, బాలయ్య, వెంకటేష్, నిర్మల, జమ, వీణ, మల్లేష్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

గౌతంనగర్‌లో..

మల్కాజిగిరి బీఆర్ఎస్ అభ్యర్థి మర్రి రాజశేఖర్ గెలుపు ఖాయమని గౌతంనగర్ డివిజన్ కార్పొరేటర్ మేకల సునీత రాముయాదవ్ అన్నారు. సోమవారం డివిజన్ పరిధిలోని మిర్జాల్‌గూడ, రాజానగర్, వీణాపాణినగర్, బ్యాంక్ కాలనీ తదితర ప్రాంతాల్లో ఆమె ఎన్నికల ప్రచారం నిర్వహించారు. మల్కాజిగిరి సర్కిల్ ఎన్నికల ఇన్‌చార్జి ఆర్.జితేందర్‌రెడ్డి, నాయకులు మేకల రాముయాదవ్, పీవీ సత్యనారాయణ, సిద్ధిరాములు, నరహరి, మల్లేష్ యాదవ్, అనిత, స్వప్న, రాధిక, భాగ్యవతి తదితరులు పాల్గొన్నారు.



అల్వాల్‌లో ప్రచారం చేస్తున్న కార్పొరేటర్ చింతల శాంతి శ్రీనివాస్‌రెడ్డి



గౌతంనగర్‌లో ప్రచారం చేస్తున్న కార్పొరేటర్ మేకల సునీత

చందుకు గోల్డ్ మెడల్



గౌతంనగర్‌వాసి చందు

గౌతంనగర్: మల్కాజిగిరి సర్కిల్ గౌతంనగర్‌కు చెందిన చందు ఇటీవల కర్ణాటక ధార్వాడ్ హుబ్లీలో జరిగన కర్ణాటక నేషనల్ మాస్టర్స్ గేమ్స్ 2023లో తెలంగాణ రాష్ట్రం నుంచి మల్కాజిగిరి గౌతంనగర్‌కు చెందిన చందు పాల్గొని 110 మీటర్ల హర్డిల్స్‌లో బంగారు పతకం, 60 మీటర్ల రన్నింగ్‌లో రజతం, 400 మీటర్ల రన్నింగ్‌లో కాంస్యం సాధించాడు. ఈ సందర్భంగా చందు అభిమానులు, శ్రేయోభిలాషులు ఆయను సోమవారం సన్మానించారు.